క్లుప్తంగా

జంకెను కలిసిన తాటిపర్తి చంద్రశేఖర్



జంకెను సన్మానిస్తున్న చంద్రశేఖర్

మార్కాపురం: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం మార్కాపురంలోని జంకె నివాసానికి వెళ్లి కలిశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన అనంతరం తొలిసారి జంకెను కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. . మందటి మహేశ్వరరెడ్డి, పంబి వెంకటరెడ్డి, గౌస్ మొహిద్దీన్, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని దారం వారిపాలెంలో ఎట్రాసిటీ కేసులో దర్శి డీఎస్పీ అశోకవర్ధనరెడ్డి గురువారం విచారణ చేపట్టారు. గ్రామంలోని నూతకోటి గోవిందమ్మకు చెందిన సర్వే నంబరు 102–1లో 2–20 ఎకరాల డీకే పట్టా భూమికి సంబంధించిన భూ వివాదంలో అదే గ్రామానికి చెందిన కుమ్మిత శివారెడ్డి, విజయ ప్రోద్బలంతో నూకతోటి రామయ్య, విజయనిర్మల, నూకతోటి చిన్నోడు, శ్రీలక్ష్మీలు పొలంలోకి వస్తే చంపుతామని బెదిరించడంతో వారిపై తాళ్లూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. వీరిలో కుమ్మిత శివారెడ్డి, విజయలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయగా కేసు విచారణలో భాగంగా భూమిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అధైర్యపడొద్దని వారికి ధైర్యం చెప్పారు. పూర్తి విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ మోహనరావు, సిబ్బంది అంజిబాబు, కృష్ణయ్య ఉన్నారు.

మాల మహానాడు పట్టణ అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

మార్కాపురం టౌన్: మాల మహానాడు పట్టణ అధ్యక్షుడిగా బి.నాగేశ్వరరావును నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్ తెలిపారు. గురువారం ఆర్అండ్బీ అతిథి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను నియమించినట్లు తెలిపారు. అధ్యక్షుడిగా రామయ్య, కమిటీ ప్రతినిధులుగా రంగయ్య, అచ్యుతరావు, జీవరాజు, అబ్బన్న తదితరులు నియమించినట్లు తెలిపారు.

మహిళల జీవనోపాధిపై ప్రత్యేక దృష్టి

మార్కాపురం: పట్టణ పరిధిలో మహిళలకు జీవనోపాధుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్పీలకు పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి సూచించారు. గురువారం మెప్మా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వైయస్సార్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ పథకాలు లబ్ధిదారులకు అందించాలన్నారు. ఇల్లు కట్టుకునేవారికి బ్యాంకర్లతో మాట్లాడి రుణ సదుపాయం కల్పించాలని చెప్పారు. ఆహా క్యాంటీన్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని ఉపయోగించుకునేలా అనాథలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ ఎలీషా, సీఈఓ కటాక్షం, సంస్థాగత నిర్మాత స్పెషలిస్టు లక్ష్మణ్, హెల్త్ న్యూట్రీషన్ స్పెషలిస్టు కె.రాణి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కండువా కప్పుకున్న సచివాలయ ఉద్యోగి

- ఉన్నతాధికారులకు ఎంపీడీవో ఫిర్యాదు



టీడీపీ కండువా వేసుకున్న సచివాలయ ఉద్యోగి కరిముల్లా (వృత్తంలోని వ్యక్తి)

కంభం: తెలుగుదేశం పార్టీ కండువా వేసుకున్న సచివాలయ ఉద్యోగిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీవో ప్రసాద్బాబు తెలిపారు. మండలంలోనిని చిన్నకంభం సచివాలయంలో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న షేక్ కరిముల్లా బుధవారం సాయంత్రం గిద్దలూరులో టీడీపీ ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా టీడీపీ కండువా వేసుకుని ఆ పార్టీలో చేరాడు. ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో చెప్పారు.

పేకాట, కోడిపందేలువేస్తే చర్యలు

కురిచేడు: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఎవరైనా కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ దేవకుమార్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సంక్రాంతి పర్వదినాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



చినారికట్లలో క్రికెట్ ఆడుతున్న యువకులు



వేములకోటలో రసవత్తరంగా క్రికెట్ పోటీలు



మార్కాపురంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



మార్కాపురంలో వాలీబాల్ ఆడుతున్న బాలికలు



అర్ధవీడు: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ

దొనకొండ: స్థానిక జెడ్పీ, ఆర్సీఎం పాఠశాలల్లో రెండో రోజు ఆడుదాం..ఆంధ్రా పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా కొనసాగాయి. వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఆనందంగా తిలకించారు. వ్యాయామ ఉపాధ్యాయులు కె.నరసింహారావు పర్యవేక్షణలో ఆటల పోటీలు సాగాయి.

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో, నేకునాంబాద్లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలు గురువారం నిర్వహించారు. కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఎంపీడీఓ పార్వతి, ఎంఈఓ సీహెచ్ రమణారెడ్డిలు ఆటల పోటీలను పరిశీలించారు.

కంభం: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఎంపీడీఓ ప్రసాద్ బాబు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రికెట్, కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. యువతీ, యువకులు పోటీల్లో మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. సర్పంచులు పల్నాటి బోడయ్య, మహబూబ్ పీరా, రసూల్, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, కార్యదర్శులు బ్రహ్మయ్య, సుధాకర్, జ్యోష్ణులు, వైఎస్సార్ సీపీ నాయకులు వేశపోగు మధు, బొల్లు రాములు పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో జరుగుతున్న మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలను వారు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాసామగ్రిని అందజేశారు. ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: స్థానిక నగర పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో ముండ్లపాడు రోడ్డు ఆదర్శ బీఈడీ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం ఆడుదాం ఆంధ్రా క్యాక్రమంలో భాగంగా ఆటల పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ వంటి ఆటల పోటీలను క్రీడాకారులకు నిర్వహించారు. నగర పంచాయతీ సచివాలయం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాజారెడ్డి, కార్యదర్శి రాఘవరావు, పీఈటీ శోభన్బాబు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండల కేంద్రంలో జరుగుతున్న మండల స్థాయి ఆడుదాం.. ఆంధ్రా ఆటల పోటీలు గురువారం ఉత్సాహంగా సాగాయి. క్రికెట్, కబడ్డీ, ఖోఖో పోటీలను ఎంపీడీఓ శంకరరావు పర్యవేక్షించారు. మండల స్థాయి పోటీల్లో యువతీ యువకులు పోటాపోటీగా ఆటల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలకు సంబంధించి 17 సచివాలయల పరిధిలోని క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. కబడ్డీ పోటీల్లో ఈదర–ముండ్లమూరు బాలికల జట్లు హోరాహోరీగా తలపడగా మ్యాచ్ టై అయింది. క్రికెట్లో ఈదర జట్టుపై పూరిమెట్ల గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. పీఈటీలు భవన్నారాయణ, రాముడు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మార్కాపురం వార్డు సచివాలయాల పరిధిలో విజేతలైన క్రీడాకారులకు స్థానిక ఎస్వీకేపీ కళాశాలలో క్రికెట్, బాయ్స్ హైస్కూల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని వేములకోట గ్రామంలో మండల స్థాయిలో క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. సచివాలయల పరిధిలో గెలుపొందిన మొత్తం 20 టీములు మండల స్థాయిలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాయని ఈఓఆర్డీ రామ్మోహన్రెడ్డి తెలిపారు. మాల్యవంతునిపాడు జట్టుపై కొండేపల్లి టీమ్, ఇడుపూరుపై కోలభీమునిపాడు జట్టు గెలిచినట్లు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తెలిపారు. పోటీలను పీఈటీ లక్ష్మీనారాయణ పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో సిబ్బంది రమణారెడ్డి, వేములకోట పంచాయితీ కార్యదర్శి నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

కొనకనమిట్ల: ఆడుదాం ఆంధ్రా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, చినారికట్ల సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి పేర్కొన్నారు. గొట్లగట్టులో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, చినారికట్లలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాస మూర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పర్యవేక్షించారు. పీఈటీలు బాలగురవయ్య, యు.శ్రీనివాసులు, సుఖునాభి, కోటేశ్వరి, వనజలత పాల్గొన్నారు.



కంభంలో..



మార్కాపురంలో మహిళల ఖోఖో



దొనకొండలో యువకుల వాలీబాల్



బేస్తవారిపేట: బాలికల కబడ్డీ పోటీలు



గిద్దలూరు: కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



బేస్తవారిపేటలో..



ముండ్లమూరు: కబడ్డీలో తలపడుతున్న ఈదర–ముండ్లమూరు జట్లు

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు భారీగా తరలిరండి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మార్కాపురం, తర్లుపాడు, పొదిలి, కొనకనమిట్ల మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్యనేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విజయవాడ స్వరాజ్మైదాన్లో 125 అడుగుల ఎత్తు అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు అందరూ హాజరవ్వాలని తెలిపారు. సుమారు 400 కోట్ల రూపాయలతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్హన్రెడ్డి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. అంబేడ్కర్ ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఎంపీపీలు అరుణా చెంచిరెడ్డి, భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీలు నారు బాపనరెడ్డి, అక్కిదాసరి ఏడుకొండలు, మండలాల కన్వీనర్లు సత్యనారాయణ యాదవ్, మురారి వెంకటేశ్వర్లు, మోరా శంకర్రెడ్డి, నూర్జహాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు బూదాల సతీష్, ఎల్.శేఖర్, పార్టీ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, వినోద్, ప్రచార కార్యదర్శి ఖాశీం, గొలమారి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓబన్నకు ఘన నివాళి



ఓబన్నకు నివాళులర్పిస్తున్న నాయకులు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డెర ఓబన్న జయంతిని వడ్డెర సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ డి.సీతారామయ్య మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన అనుచరుడిగా వడ్డెర ఓబన్న తెల్లవారితో పోరాడిన యోధుడని గుర్తు చేశారు. వడ్డెర ఓబన్న దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి, వడ్డెర సంఘ నాయకులు రవి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

వైద్యులు బాధ్యతగా పనిచేయాలి

- ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు



వైద్యశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

కంభం: పవిత్రమైన వైద్యవృత్తిలో ఉన్న వైద్యులు బాధ్యతలను గుర్తెరిగి ప్రజలకు మెరుగైన సేవలందించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. కంభం ప్రభుత్వ వైద్యశాలలో గురువారం సాయంత్రం జరిగిన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్యశాలలో రికార్డులు పరిశీలించి ఇటీవల కాలం జరుగుతున్న అభివృద్ధి పనులు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల గైర్హాజరు, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వైద్యశాలలో డెలివరీలు సక్రమంగా జరగడం లేదని, ప్రతి కేసును రెఫర్ చేస్తున్నారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్యరంగానికి పెద్దపీట వేసిందన్నారు. కోట్లాది రుపాయలు వెచ్చిస్తూ నూతన భవనాల నిర్మాణం, మౌలిక వసతులు మెరుగుపర్చడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 64 వేల మందికి పైగా వైద్యులను, వైద్య సిబ్బంది నియామకాలు చేసిందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు వారి ఆలోచనా విధానాలను మార్చుకొని వృత్తికి న్యాయం చేయాలన్నారు. పేద ప్రజలే ప్రభుత్వ వైద్యశాలలకు వస్తారని అటువంటి వారికి ఇబ్బందులు కలిగించకుండా సేవలందించాలన్నారు. వచ్చిన ప్రతి కేసును రెఫర్ చేయకుండా చూడాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో పని చేస్తూ ప్రైవేటు క్లీనిక్ల వైపు చూడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ వైద్యులుగా పనిచేయడం ఇష్టం లేని వారు వెళ్లిపోయి అక్కడే సేవలందించుకోవచ్చని, ఇక్కడ జీతం తీసుకుంటూ వృత్తికి న్యాయం చేయక పోవడం సమంజసం కాదన్నారు. వైద్యశాలలో ఏవైనా సమస్యలుంటే అభివృద్ధి కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని పని చేసుకోవాలన్నారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, ఎంపీడీఓ ప్రసాద్, సర్పంచులు పల్నాటి బోడయ్య, రసూల్, మహబూబ్ పీరా, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శివనాయక్, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- కమిషనర్కు ఎమ్మెల్యే కేపీ సూచన



ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న కమిషనర్

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నూతన కమిషనర్ రవీంద్రకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీని కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారి ఎమ్మెల్యేను కలిశారు. పారిశుధ్యం, తాగునీరు తదితర అంశాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే చెప్పారు. కమిషనర్ వెంట డీఈ సుబానీ ఉన్నారు.

చిన్నమస్తాదేవికి ప్రత్యేక పూజలు



త్రిపురాంతకం ఆలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపుర సుందరీదేవి ఆలయం వద్ద చిన్నమస్తా అమ్మవారికి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. త్రిపురాంతకం ఆలయాల్లో మార్గశిర మాసం అమావాస్య సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నమస్తా అమ్మవారికి ప్రత్యేకంగా పుష్పాలు, నిమ్మకాయలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి



క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలపాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోషల్ మీడియా ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా క్యాలెండర్ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ, కౌన్సిలర్లతోపాటు సోషల్మీడియా ప్రతినిధులు ఎల్ శేఖర్, శివారెడ్డి, రంగయ్య, ఇంద్రసేనారెడ్డి, మూలా యల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలుట్ల పోలింగ్ కేంద్రం పరిశీలన



పాలుట్ల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెక్టార్ అధికారి సుబ్బయ్య

యర్రగొండపాలెం: మండలంలోని పాలుట్ల గిరిజన గూడెంలో ఉన్న నియోజకవర్గంలోని తొలి పోలింగ్ కేంద్రాన్ని గురువారం ఆ సెక్టార్ అధికారి ఏవీ సుబ్బయ్య పరిశీలించారు. పోలింగ్ సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాన్ని తీర్చిదిద్దతామని తెలిపారు. ఈ సందర్భంగా పాలుట్ల గిరిజన పెద్దలతో ఆయన మాట్లాడారు. బీఎల్వో ఆర్.నాగేశ్వర నాయక్, వీఆర్వో ఆదినారాయణ, కానిస్టేబుల్ ఎన్.వెంకటేశ్వర్లు, సర్పంచ్ కె.హనీమి బాయి, డి.హనుమానాయక్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

తర్లుపాడు: సంక్రాంతి పేరుతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై వేముల సుధాకర్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కోడిపందేలు, పేకాట లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే నిర్వాహకులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. అక్రమంగా మద్యం కలిగి ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి దేవదాయ ధర్మదాయ శాఖ నోటిఫికేషన్ వెలువరించిందని ఆలయ ఈఓ జి.శ్రీనివాసరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల హిందువులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు వెలువడిన తేదీ నుంచి 20 రోజుల్లోగా ఉప కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ, గుంటూరు వారికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఇంటింటికీ అక్షతల పంపిణీ



బేస్తవారిపేట: అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షతలను ఊరేగింపుగా ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. వీహెచ్పీ మండల ధర్మ ప్రచారక్ మాధవ కృష్ణారావు, పవన్కుమార్ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 22న అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో భక్తులందరూ ఆ రోజు సాయంత్రం వెలిగించాలని కోరారు.

బూచేపల్లి ఎంపికపై హర్షం



మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ,అభిమానులకు నమస్కరిస్తున్న శివప్రసాద్రెడ్డి

- అభినందనలు తెలిపిన అభిమానులు
- భావోద్వేగంతో మాట్లాడిన శివప్రసాద్రెడ్డి
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: జగనన్న ఆశయాలకు కనుగుణంగా పనిచేస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంత జిల్లాగా తీర్చిదిద్దుతానని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. తమ సేవా కార్యక్రమాలు, బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయాలు, ప్రజల ఆదరాభిమానాలతో తమకు మళ్లీ దర్శి టికెట్ కేటాయించారన్నారు. అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బూచేపల్లి శివప్రసాద్రెడ్డిని దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్గా ప్రకటించడంతో బూచేపల్లి నివాసానికి నాయకులు, అభిమానులు భారీగా చేరుకున్నారు. అభిమానులు కేరింతలతో శివప్రసాద్ రెడ్డిని పైకి ఎత్తి తమ అభిమానాన్ని చూపించారు. శివప్రసాద్రెడ్డి బావోద్వేగంతో మాట్లాడారు. ఆయన సతీమణి నందినీ నాయకులు,కార్యకర్తల అభిమానం చూసి ఆనందబాష్పాలు రాల్చారు. బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ కోసం ఎమ్మెల్యే పదవిని కూడా త్యజించి వైఎస్ జగన్మోహనరెడ్డి వెంట తిరిగామని గుర్తు చేశారు. వైస్సార్ సీపీని ఆదరించి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేని చేసి నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు. తనపై నమ్మకం వుంచి తనకు దర్శి టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పోటీలను తిలకిస్తున్న ప్రజలు



సన్మానం అందుకుంటున్నశాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి , బూచేపల్లి

రసవత్తరంగా ఎడ్ల పోటీలు

దర్శిలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. రెండో రోజు గురువారం శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్రెడ్డిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



బండను లాగుతున్న ఎద్లు